News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :195 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 29, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



హైవే 44పై కొట్టుకుపోయిన రోడ్డు










# కామారెడ్డిపై క్లౌడ్ బరస్ట్

- కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలతో వరద ఉధృతి
- నీట మునిగిన పలు గ్రామాలు.. ఇళ్లు ఖాళీ చేస్తున్న ప్రజలు
- నిజాంసాగర్, కౌలాస్ నాలా గేట్లు ఎత్తడంతో మంజీరాకు పోటెత్తిన వరద
- వందలాది కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- గుళ్లు, బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్న బాధితులు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణలోని కామారెడ్డి జిల్లా విలవిల్లాడుతోంది. జిల్లాలోని ప్రధాన జలాశయాలైన నిజాంసాగర్, కౌలాస్ నాలా ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు.

వివరాలు 2లో..





## వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే

### ఆయనతోపాటు ఉత్తమ్, మహేశ్‌కుమార్‌గౌడ్

- వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు విహంగ వీక్షణం
- ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన ముఖ్యమంత్రి
- వరద ప్రవాహాన్ని పరిశీలించిన రేవంత్ రెడ్డి



వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి సీఎం హెలికాప్టర్‌లో బయల్దేరారు. పెద్దపల్లి, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టాన్ని పరిశీలించారు. బేగంపేట నుంచి బయల్దేరే సమయంలోనే వాతావరణం అనుకూలంగా లేదని అధికారులు చెప్పారు. అయినప్పటికీ సీఎం బయల్దేరి వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. పొంగి పొర్లుతున్న వాగులు, నదులు, చెరువులతో పాటు చాలాచోట్ల కొట్టుకుపోయిన రోడ్లను, మునిగిన పంట పొలాల్ని చూశారు. ఎల్లంపల్లి, పోచారం ప్రాజెక్టులనూ పరిశీలించారు. అనంతరం కామారెడ్డికి బయల్దేరి వెళ్లగా... మబ్బులు దట్టంగా ఉండటంతో హెలికాప్టర్ ల్యాండింగ్‌కు వీలు కాలేదు. దీంతో మెదక్ చేరుకుని, ఆ జిల్లాలో వరదల ప్రభావం, నష్టంపై సీఎం సమీక్ష నిర్వహించారు. దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంపై యుద్ధప్రాతిపదికన అంచనాలు రూపొందించాలని సీఎస్ రామకృష్ణారావును ఫోన్లో ఆదేశించారు. సహాయ చర్యలు ముమ్మరం చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. శాశ్వత ప్రాతిపదికన హైలెవల్ వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. దెబ్బతిన్న పంటలు, రహదారులపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం తిలకించారు. సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘునందన్‌రావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**గోదావరి జలాలకు 'ఎల్లంపల్లి' గుండెకాయ**

గోదావరి జలాలకు ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు, గుండెకాయ లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు

వివరాలు 2లో..

## మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వరద ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మంత్రి



వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులకు ఎకరాకు రూ. 25వేల చొప్పున పరిహారం చెల్లిం చాలని అన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కేటీఆర్ పర్యటించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ క్రీడల గురించి సీఎం సమీక్ష చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం పని చేయకపోయినా అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కొనియాడారు.

వివరాలు 2లో..

## ఆప్యాయంగా పలకరించుకున్న బండి సంజయ్, కేటీఆర్...



- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన బండి సంజయ్, కేటీఆర్
- గంభీరావుపేట మండలంలో ఎదురుపడ్డ ఇరువురు నేతలు
- వరద పరిస్థితిని కేంద్ర మంత్రికి వివరించిన కేటీఆర్

తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో వరద ముంచెత్తుతోంది. వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు తమ నివాసాలను వదిలేసి సురక్షిత ప్రాంతాలకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో సిరిసిల్ల జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. ఈ క్రమంలో, గంభీరావుపేట

వివరాలు 2లో..

## ఏపీలోని అంతర్జాతీయ క్రీడాకారులకు గుడ్ న్యూస్

- రూ.4.9 కోట్ల ప్రోత్సాహకాలను విడుదల చేసిన కూటమి ప్రభుత్వం
- 43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి
- గత ప్రభుత్వ బకాయిలు కూడా చెల్లించిన కూటమి సర్కార్




వివరాలు 2లో..

## తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయండి



- బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఏపీలో విస్తారంగా వర్షాలు
- పరిస్థితిపై హెూంమంత్రి అనిత సమీక్ష
- సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని సూచన

వివరాలు 2లో..

## హెలికాప్టర్ పంపలేదు.. ప్రాణాలు పోయాయి

- వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే రేవంత్ రివ్యూలతో కాలక్షేపం చేస్తున్నారన్న హరీశ్
- రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని ఫైర్
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మెదక్‌లో ఇద్దరు చనిపోయారని ఆరోపణ



రాష్ట్రంలో వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా" సీఎం తీరు ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఒకవైపు ప్రజలు వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతుంటే, సీఎం మాత్రం మూసీ సుందరీకరణ,

వివరాలు 2లో..

# కామారెడ్డిపై క్లౌడ్ బరస్ట్

**వాతావరణం అనుకూలించక వెనుదిరిగిన సీఎం**

కామారెడ్డిలో వరదల పరిస్థితి సమీక్షించడానికి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం బయలుదేరినప్పటికీ ఇక్కడ హెలికాప్టర్ ల్యాండింగ్‌కు వాతావరణం అనుకూలంగా లేదని అధికారులు చెప్పడంతో వెనుదిరిగారు.

**నిజామాబాద్ జిల్లాలో..**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హొన్నాజీపేట, వాడి గ్రామాల్లో చెరువు కట్టలు తెగడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం గ్రామ ప్రజలను వరద నీరు చుట్టుముట్టింది. రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి ఒడ్డున ఉన్న ఆశ్రమంలోకి నీరు చేరడంతో సాధువుల్ని, పశువుల్ని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు.

**ఇద్దరి మృత్యువాత**

**మృతులు వినయ్‌కుమార్, రాజిరెడ్డి**

రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఇప్పకాయల వినయ్‌కుమార్(28) ఇంటి గోడ కూలి మృతిచెందారు. ఈయన గుండారంపల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. తన ఇంట్లోకి నీళ్లు రావడంతో.. రంధ్రం చేస్తుండగా గోడ కూలి పైన పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. బీబీపేట జనగామ గ్రామానికి చెందిన కప్పెర రాజిరెడ్డి(60) బుధవారం సాయంత్రం ఎడ్లకట్టవాగులో గల్లంతయ్యారు. గురువారం ఆయన మృతదేహాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ బృందం వెలికితీశారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలోని ఎడ్లకట్ట వాగులో ఓ వ్యక్తి గల్లంతయ్యారు. ఇదే వాగులో కారులో వెళ్తున్న తండ్రీకొడుకులు వరదలో చిక్కుకున్నారు. వారిని కాపాడటానికి ప్రయత్నిస్తుండగా మధ్యలోనే కొట్టుకుపోయారు. కొద్దిదూరం వెళ్లాక చెట్టును పట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. జిల్లావ్యాప్తంగా 50కి పైగా పశువులు మృత్యువాతపడ్డాయి. రెండు ఎన్డీఆర్ఎఫ్, ఆరు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో 14 ఆపరేషన్లు నిర్వహించి 775 మందిని కాపాడాయి.

**నిర్మల్, ఆదిలాబాద్‌లలో మునిగిన కాలనీలు**

కుండపోత వర్షాలతో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లోని పలు కాలనీలు ముంపునకు గురయ్యాయి. శ్రీరామసాగర్, స్వర్ణ ప్రాజెక్టుల నుంచి ఒకేసారి వరద నీరు దిగువకు వదలటంతో నిర్మల్ పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీ, ఇందిరానగర్, బోయవాడ, నటరాజ్‌నగర్, భాగ్యనగర్, ప్రియదర్శినీ నగర్, శాంతినగర్ కాలనీల్లోకి భారీగా వరద వచ్చి చేరింది. ప్రధాన వాణిజ్య ప్రాంతమైన శివాజీచౌక్‌లో భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలను పోలీసులు దారిమళ్లించారు.

ఆదిలాబాద్ పట్టణంలోని రవీంద్రనగర్, శాంతినగర్, లక్ష్మీనగర్, కేఆర్కే కాలనీ, వికలాంగుల కాలనీ, కుమ్మరికుంటల్లోని ఇళ్లలోకి వరదనీరు చేరింది.

ఆదిలాబాద్ జిల్లా నిపానీ, అంతర్గాం వంతెనలపై నుంచి వాగులు ఉప్పొంగడంతో 30 గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు దక్షిణాన గోదావరి, ఉత్తరాన పెన్‌గంగా, తూర్పున ప్రాణహిత నదులు పొంగిపొర్లాయి. నిర్మల్ జిల్లాలోని కడెం, స్వర్ణ, గడ్డెన్నవాగు ప్రాజెక్టుల గేట్లు ఎత్తారు.

# హెలికాప్టర్ పంపలేదు.. ప్రాణాలు పోయాయి

- మొదటి పేజీ తరువాయి

ఒలింపిక్స్ నిర్వహణపై సమీక్షలు చేయడం దారుణమని అన్నారు.మెదక్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ బృందంతో కలిసి పర్యటించిన హరీశ్ రావు, రాజాపేట గ్రామంలో వరద నీటిలో కొట్టుకుపోయి మరణించిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇద్దరు అమాయకులు చనిపోయారని ఆరోపించారు. “రాజాపేటలో వరద ఉధృతికి ఇద్దరు వ్యక్తులు కరెంట్ స్తంభం ఎక్కి ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించారు. దాదాపు నాలుగు గంటల పాటు సహాయం కోసం ఎదురుచూశారు. ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్‌కు, ఇతర అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరూ స్పందించలేదు. చివరకు ఆ స్తంభం కూడా కొట్టుకుపోవడంతో వారు ప్రాణాలు విడిచారు” అని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.అత్యవసరాలకు వాడాల్సిన హెలికాప్టర్‌ను పంపి ఉంటే వారి ప్రాణాలు దక్కేవని, కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదని ఆయన అన్నారు. ఒక మంత్రి హెలికాప్టర్లను అత్యవసరాలకు మాత్రమే వాడాలని చెబుతారని, కానీ అధికార పార్టీ నేతలు మాత్రం పెళ్లిళ్లకు, బీహార్ రాజకీయాలకు వాటిని వాడుతున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేశారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు కనీసం తాగడానికి నీరు లేక వర్షపు నీటినే తాగుతున్నారని, ధూప్ సింగ్ తాండా లాంటి అనేక గ్రామాలు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం ఇవ్వాలని కోరారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే

- మొదటి పేజీ తరువాయి

నమూనా, నిర్మాణం, నిర్వహణపరంగా లోపాలున్నాయన్నారు. ఒకవేళ వాటిలో నీరు నింపి ప్రమాదం జరిగితే... ఊళ్లకు ఊళ్లు కొట్టుకుపోతాయన్నారు. కూలిపోయినదానికి, నీళ్లలో నిలబడినదానికి తేడా ఉందని... కాళేశ్వరం, ఎల్లంపల్లి ప్రాజెక్టులను పోలుస్తూ వ్యాఖ్యానించారు. ఎల్లంపల్లి జల కూడలి అని, హైదరాబాద్‌కు కూడా ఇక్కడి నుంచే తాగునీరు అందుతోందన్నారు. కాళేశ్వరం మరమ్మతుల విషయమై విలేకరుల ప్రశ్నకు స్పందిస్తూ 80 వేల పుస్తకాలు చదివిన ఆయన ఏమైనా సూచన ఇస్తారేమో చూద్దామని చెప్పారు. ఆ అంశంపై నిపుణుల సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాళేశ్వరంపై కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో పెట్టి ప్రజలకు వాస్తవాలు వివరిస్తామని పేర్కొన్నారు.

**నదీ జలాలకు పూజలు**

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి హెలికాప్టర్‌లో వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి... గోదావరి ఉధృత ప్రవాహాన్ని వీక్షించారు. గోలివాడ పంప్‌హౌస్ వద్ద హెలికాప్టర్ దిగిన ఆయన పంప్‌హౌస్ ప్రాంతాన్ని, ఆనకట్టపైకి వెళ్లి వరద ఉధృతిని, 40 గేట్లు ఎత్తడంతో కిందకు దూకుతున్న ప్రవాహాన్ని పరిశీలించారు. కడెం, ఎస్సారెస్పీల నుంచి దాదాపు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందని, 3.62 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నామని సీఎంకు సీఈ సుధాకర్‌రెడ్డి వివరించారు. అవసరాన్ని బట్టి మాత్రమే నీటిని దిగువకు విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు సీఎంతోపాటు మంత్రి ఉత్తమ్ పూజలు చేశారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు.

# సిరిసిల్లలో వరద బీభత్సం.. హెలికాప్టర్లతో ఐదుగురిని కాపాడిన ఆర్మీ

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరదల్లో చిక్కుకున్న ఐదుగురి రక్షణ
- రంగంలోకి దిగిన రెండు సైనిక హెలికాప్టర్లు
- కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవతో వేగవంతమైన సహాయక చర్యలు
- రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్‌కు బండి సంజయ్ విజ్ఞప్తి
- రెస్క్యూకు ముందు డ్రోన్లతో బాధితులకు ఆహారం అందించిన అధికారులు
- అత్యవసర సేవల కోసం సిరిసిల్లలోనే రెండు హెలికాప్టర్ల మకాం



తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరద నీటిలో చిక్కుకున్న ఐదుగురిని సైనిక హెలికాప్టర్లు గురువారం రక్షించాయి. గంభీరావుపేట మండలంలోని ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద బుధవారం నుంచి వరద ఉధృతిలో చిక్కుకున్న వీరిని రక్షించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

పశువులను మేపేందుకు వెళ్లిన ఈ ఐదుగురు గ్రామస్థులు, అకస్మాత్తుగా పెరిగిన వరద ప్రవాహానికి చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే స్పందించారు. ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి, బాధితులను కాపాడేందుకు తక్షణమే హెలికాప్టర్లను పంపాలని విజ్ఞప్తి చేశారు. బండి సంజయ్ అభ్యర్థనపై రాజ్‌నాథ్ సింగ్ వెంటనే స్పందించి, సహాయక చర్యల కోసం రెండు హెలికాప్టర్లను పంపాలని రక్షణ శాఖ అధికారులను ఆదేశించారు.

హెలికాప్టర్లు ఘటనా స్థలానికి చేరుకోవడానికి ముందు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి. గీతే ఆధ్వర్యంలో అధికారులు డ్రోన్ల సహాయంతో బాధితులకు ఆహార పొట్లాలు, నిత్యావసరాలను అందించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బుధవారం బాధితులతో ఫోన్‌లో మాట్లాడి, వారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పారు. సహాయక చర్యల సమన్వయంపై ఐఏఎఫ్ ఎయిర్ కమోడోర్ వి.ఎస్. సైనీ, గ్రూప్ కెప్టెన్ చటోపాధ్యాయలతో బండి సంజయ్ సమీక్షించారు. భారీ వర్షాల కారణంగా హెలికాప్టర్ల రాక ఆలస్యమైందని, నాందేడ్, బీదర్ వంటి ప్రత్యామ్నాయ కేంద్రాల నుంచి వాటిని తరలించేందుకు ప్రయత్నిస్తున్నామని వారు వివరించారు. సహాయక చర్యలు పూర్తయినప్పటికీ, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆ రెండు హెలికాప్టర్లు సిరిసిల్లలోనే ఉంటాయని మంత్రి తెలిపారు. తక్షణమే స్పందించి సహాయం అందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆప్యాయంగా పలకరించుకున్న బండి సంజయ్, కేటీఆర్...

- మొదటి పేజీ తరువాయి

మండలంలో ఇద్దరు నేతలు ఒకరి కొకరు ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా ఇరువురు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వరద పరిస్థితి గురించి బండి సంజయ్ కు కేటీఆర్ వివరించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయండి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యం లో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలపై దృష్టి సారించిన మంత్రులు..

. అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు. వర్షాల పరిస్థితిపై హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నది పరీవాహక ప్రాంతాలు, ఇతర లోతట్టు ప్రాంతాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను, రహదారులపై కూలిన చెట్లను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు.

మరోవైపు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో భద్రతా కారణాల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటి రెండు చోట్ల మినహా పెద్దగా సమస్యలు తలెత్తలేదని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపుల సమయంలో విద్యుత్ తీగల పట్ల సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ఆదేశించారు.ం

# ఏపీలోని అంతర్జాతీయ క్రీడాకారులకు గుడ్ న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్జాతీయ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వ హయాం నుంచి పెండి ంగ్‌లో ఉన్న క్రీడా ప్రోత్సాహ కాలను విడుదల చేసింది. రాష్ట్రానికి చెందిన 43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు రూ.4.9 కోట్ల నగదు ప్రోత్సాహకాలను విడుదల చేసినట్టు అధికారికంగా ప్రకటించింది.చాలాకాలంగా ఎదురుచూస్తున్న బకాయిలు విడుదల కావడంతో క్రీడాకారులకు పెద్ద ఊరట లభించినట్లయింది. ఈ నిర్ణయంపై స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ చర్య నిదర్శనమని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులు ఈ వార్తతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా క్రీడాకారుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి రవినాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ మద్దతుతో క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# జేఎన్‌టీయూ హైదరాబాద్ అన్ని పరీక్షలు వాయిదా

**ఈ నెల 29, 39 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా**

**ప్రకటించిన జేఎన్‌టీయూ హైదరాబాద్**

**పరీక్షలకు తదుపరి తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు వెల్లడి**

తెలంగాణ రాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జేఎన్‌టీయూ హైదరాబాద్ ఈ నెల 29, 30 తేదీల్లో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. వాయిదా పడిన పరీక్షల నిర్వహణకు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని అధికారులు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని బిక్కనూరు వద్ద ఎడ్లకట్ట వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద నీరు రహదారిపైకి చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఫలితంగా కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు వెళ్లే నాగపూర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది.

# తెలంగాణలోని ఆ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ

**నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్**

**ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన**


**ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ**



తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్, మెదక్, వికారాబాద్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

● బుడ్డ భాగ్యరాజ్.జిల్లా కాంగ్రెస్ నాయకులు



ఆగష్టు ( సీ కే న్యూస్) చేగుంట:రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ కోరారు.

పాత ఇళ్లలో ఉన్నవారు కూలిపోయే దశలో ఉన్న ఇళ్ల నుండి సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు.

నదులు,చెరువులు,వాగులు లోతట్టు ప్రాంతాలు,కల్వర్టులు వంటి ప్రాంతాలకు వెళ్ళకూడదు అని సూచించారు.

అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు.

ఇంకా మరో రెండు,మూడు రోజులు భారీ వర్షాలున్నాయని వాతావరణ శాఖ సూచించింది.కావున రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ తడిచిన చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు అని వారు కోరారు.

## ఆత్మకూర్ కొరటికల్ మధ్య వాగు ఉప్పొంగుతున్నందువలన పలు గ్రామాలకు రవాణా బంధు అవుతున్నది బ్రిడ్జి కట్టించాలని కోరుచున్నాను

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ గారు మాట్లాడుతూ ఆత్మకూరు నుండి మురిపిరాలకు సింగారం మరియు ఆత్మకూరు నుండి కొర్టికల్ పల్లెపాడు పారుపల్లి గ్రామాలకు వెళ్లే రహదారిలో మధ్యలో వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయక రాకపోకలు నిలిపివేయడం జరుగుతుంది వర్షం పడితే గ్రామాలకు రహదారి లేక వాగులో కొట్టుకొని పోయి ప్రాణాలు పోయిన సందర్భాలు ఉన్నాయి గతంలో 10 సంవత్సరాలు పాల్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులకు ఆలోచన లేదా ఈ ప్రాంత ప్రజల కోసం బ్రిడ్జి నిర్మించి ఆదుకోవాలని ఆలోచన కూడా లేదు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సడక్ యోజన కింద నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వానికి పేరు వస్తుందని కనీసం బ్రిడ్జి కావాలని కోరడం లేదు

ఆత్మకూరు మండల ప్రజలందరూ గమనించగలరు వర్షాల వల్ల పొంగిపొర్లుతున్న వాగులు కుంటలు దగ్గరికి పిల్లలను పెద్దలు వెళ్లకుండా జాగ్రత్త తీసుకుంటారని ఆశిస్తున్నాం పాల్గొన్నవారు మండల ప్రధాన కార్యదర్శి రేగటి మచ్చ గిరి కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ మైనార్టీ మోర్చా నాయకులు ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎడతెరిపలేని వర్షంలతో మునిగిన పంటలు ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు



ఆగస్టు 28 (సీ కే న్యూస్) చేగుంట:మెదక్ జిల్లాలో దాదాపుగా మంగళవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో పొర్లి పొంగుతున్న చెరువులు వాగులు, వినాయక చవితి సందర్భంగా చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో బారి వర్షాలు కురవడంతో ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు, పెంకటిల్లు నేలమట్టం, పండగ రోజున ఇలా అవుతుందని ఊహించలేదని బాధితులు, వాపోతున్నారు ఇంట్లో అన్ని వస్తువులతో పాటు బియ్యం దుస్తులు తడిసి ముద్ద అవడంతో బోరన విలపిస్తున్నారు,ఇంట్లో పండగ రోజు బిక్కు బిక్కు అంటూ ఓ పకన తలదాచుకుంటున్నారు, సింగిల్ ఫేస్ మోటర్ పెట్టి నీటిని బయటికి పంపుతున్నారు, దేవుడా ఇకనైనా వర్షాలు ఆగిపోవాలని బొజ్జ గణపయ్యను, కోరుతు, మరియు ప్రభుత్వం నష్టపోయిన బాధితులకు సహాయం అందజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు, మరియు గ్రామ ప్రజలు విఘ్నేశ్వరునికి వివిధ రకాల, పూలతో, పూజలు అభిషేకాలు నిర్వహిస్తూ బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న మాకు ఇక చాలునయ్యా వర్షం, బొజ్జ గణపయ్య ఇక చాలునయ్యా గణపయ్య అని గ్రామ ప్రజలు కోరుతున్నారు, సిథిలావస్థలో ఇండ్లు ఉన్న బాధితులు ఇళ్లలో నుంచి ప్రజలు పునరావాసమైన ప్రాథమిక పాఠశాల పోలంపల్లి, స్థలం వద్దకు చేరుకోవాలని గ్రామ ప్రజలను కోరారు గ్రామ కార్యదర్శి,

## నేషనల్ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మరియు సౌత్ ఇండియా ఇంచార్జ్ గా బిషప్. డా. పీటర్ నాయక్ లకావత్

● అభినందనలు తెలియజేసిన సభ్యులు"



సి కె న్యూస్ ప్రతినిధి: పెంతేకోస్తు దేవుని మందిరం రామన్నపేట వరంగల్ లో జరిగిన జాతీయ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జాతీయ మరియు రాష్ట్రస్థాయి సమావేశంలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ ప్రెసిడెంట్ బిషప్. డా. జన్ను యిర్మీయా ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సమావేశంలో నేషనల్ కో-ఆర్డినేటర్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు.రెవ. పి. విలియంకేరి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన మరియు హనుమకొండ జిల్లా ఇన్చార్జి.రెవ.పి. థామస్ రెడ్డి నేషనల్ ఉపాధ్యక్షులు వరంగల్ జిల్లా అధ్యక్షులు రెవ.డా. జూపాక యాకోబు ఆధ్వర్యంలో ఘనముగా ఏర్పాటు చేసిన జాతీయ మరియు రాష్ట్ర స్థాయి సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపకులు. నేషనల్ ప్రెసిడెంట్. బిషప్ డా జన్ను యిర్మీయా, నేషనల్ ట్రెజరర్, బ్రదర్ మాట్ల రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ లోనికి కొందరిని తీసుకొని వారికి పదవి బాధ్యతలను అప్పగించడం జరిగినది.

ఈ నేపథ్యంలో బిషప్. డా. పీటర్ నాయక్ లకావత్ ని జాతీయ ఉపాధ్యక్షులు మరియు దక్షిణ భారతదేశ ఇన్చార్జిగా, బిషప్. డా. కొల్లూరి అరుణ్ డానియల్ ని జాతీయ సలహాదారులుగా, పాస్టర్. సునీల్ పిడుగును జాతీయ అధికార ప్రతినిధిగా, పాస్టర్ పురుషోత్తంను జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, పాస్టర్. నాగిని నర్సింగ్ రావును జాతీయ మీడియా కన్వీనర్ గా, పాస్టర్ బక్కూరి క్రాంతి కుమార్ ను జాతీయ ప్రచార కన్వీనర్ గా, పాస్టర్ రత్నం జకరయ్యను జాతీయ సలహాదారులుగా, శ్రీ కె. సదానందం జాతీయ సలహాదారులుగా, పాస్టర్ యోనాను జాతీయ సలహాదారులుగా, పాస్టర్ అమ్మ ప్రేమలతను తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ఇన్చార్జిగా పాస్టర్ . నడికుంట తిమోతి రమణను జాతీయ మీడియా కన్వీనర్ గా, పాస్టర్. అమృత్ కుమార్ ను జాతీయ సంస్కృతిక సంయుక్త కార్యదర్శిగా, పాస్టర్ మోర్తాతి హరీష్ ను జాతీయ సంస్కృతిక నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా, పాస్టర్ శ్రీమల్లే రాములును జాతీయ కార్యవర్గ సభ్యులుగా, నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు బిషప్. డా. పీటర్ నాయక్ మీడియాకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ కల్చరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రదర్ జన్ను జోషి, బోయాజ్, నేషనల్ అడ్వైజర్ పాస్టర్ జన్ను ఏసుపాదం, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బ్రదర్ గుంటుకు రమేష్, తెలంగాణ రాష్ట్ర అడ్వైజర్ బ్రదర్ ఎడ్ల కన్నయ్య, బ్రదర్ గుంటుకు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## దండు మల్కాపురం కుమ్మరి సంఘం అధ్యక్షులుగా మల్కాజిగిరి నరసింహ నియామకం





సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)ఆగస్టు 28:చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో గ్రామ కుమ్మర సంఘం కమిటీని చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్, కో కన్వీనర్లు తాడూరు వెంకటేష్, సిలివేరు వెంకటేష్, సిలివేరు నరేష్, తీగుళ్ల నరసింహ, అంజయ్య ల ఆధ్వర్యంలో గురువారం గ్రామ నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.దండు మల్కాపురం గ్రామ నూతన అధ్యక్షులుగా మల్కాజిగిరి నరసింహ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా చిలువేరు గణేష్, గౌరవ అధ్యక్షులుగా మల్కాజిగిరి బాబు, అంజయ్య, చిలువేరు వెంకటేశం, కాశయ్య, ఉపాధ్యక్షులుగా చిలువేరు బిక్షపతి, కోశాధికారిగా మల్లేశం, కార్యదర్శిగా మల్కాజ్గిరి గిరివర్ధన్ లను ఎన్నుకోవడం జరిగిందని చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలువేరు శ్రీనివాస్ తెలిపారు . ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మల్కాజ్గిరి నరసింహ మాట్లాడుతూ.. కుమ్మరి కులంలో ఉన్న సమస్యల గురించి తన వంతు సహకారం చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన గ్రామ కులస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, శంకర్, పాపయ్య, నరసింహ, కాశయ్య, లింగస్వామి, శ్రీశైలం, అంజయ్య, మల్లేష్ తదితర కుమ్మరి పెద్దలు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టు పై అభ్యంతరాలు ఉంటే తెలుపగలరు.

గ్రామ సెక్రెటరీ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 28. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామపంచాయతీ ప్రజలకు గ్రామ సెక్రెటరీ తెలియజేస్తూ ఏమనగా స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా వార్డుల వారీగా ఓటర్ లిస్టు వచ్చింది కావున మీ ఓటు మీ కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే వార్డుల ఉన్నాయా లేదా చూసుకోగలరు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 తారీకు వరకు తెలియజేయాలని ఆమె పత్రిక ప్రకటన ద్వారా గ్రామ ప్రజలకు తెలియజేసినారు.

## వినాయక చవితి పూజల్లో దేవభక్తుని కిషోర్ బాబు దంపతులు



సి కె న్యూస్ ప్రతినిధి:వినాయక చవితి పర్వదినం సందర్భంగా గోపాల పురం 8వ డివిజన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సూపర్ స్టార్ మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు - విజయ దంపతులు స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ నవరాత్రులలో ప్రజలందరూ ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 43వ డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, రేషన్ కార్డులను పంపిణీ చేసిన మేయర్

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ఆదేశానుసారం కాంగ్రెస్ డివిజన్ ఇన్ చార్జ్ కాంపాటి వెంకన్న ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ



సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం: కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి..ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో ఈరోజు 43వ డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ కాంపాటి వెంకన్న ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునకొల్లు నీరజ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ.. మంత్రి తుమ్మల ప్రత్యేక శ్రద్ధతో నగరంలో వేగవంతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో..: నగర నాయకులు ముక్తార్, వార్డ్ ఆఫీసర్ నెల్లూరి సింధు, కుక్కల.గురుమూర్తి, దోతుల చైతన్య, ఎండి.గౌస్, ఇటికాల లత, గుంటి భవాని, పావురాళ్ళ అనంత రాములు, పూర్ణ, ఉపేందర్, బాలు, శంకర్, పృధ్వి, మహేష్, రేషన్ డీలర్ రోజా రమణి, జవాన్ శివారెడ్డి, కిరణ్, అశోక్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మానుకొండ రాధా కిషోర్ జన్మదిన వేడుకలు



సి కె న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలంలోని బాలంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎంపీ రేణుకా చౌదరి సన్నిహిత అనుచరులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రాధా కిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో పూలదండలు అలంకరించి, కేక్ కట్ చేయడంతో పాటు సామూహికంగా మానుకొండకు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న రాధా కిషోర్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. రాబోయే రోజుల్లో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజలకు, పార్టీకి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మానుకొండ అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, సీనియర్ జర్నలిస్టులు వేగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు

# విధులకు ఆలస్యంగా హాజరయిన ఉద్యోగులపై మంత్రి తుమ్మల ఆగ్రహం

- తన పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల
- ఉదయం 10.40 గంటల వరకు కూడా విధులకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం
- ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలోపే రిపోర్టు చేయాలని మంత్రి ఆదేశం
- హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని ఆదేశం
- విధులకు ఆలస్యంగా హాజరయ్యే ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి - మంత్రి తుమ్మల



**సి కె న్యూస్ ప్రతినిధి:** సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాకపోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి ని ఆదేశించారు.

## గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద క్రమేపీ పెరుగుతున్న గోదావరి నది నీటి ప్రవాహం
- అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి : ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 28,** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు, వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## 200 ఎకరాలకు నీరు అందించిన రైతు బాంధవుడు డాక్టర్ మట్ట దయానంద్

హర్షం వ్యక్తం చేసిన రైతులు





**తల్లాడ ఆగష్టు 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** తల్లాడ మండలం రేజర్లకుంట నుండి తెలగవరం చెరువుకు లింకు కాలువ రిపేరు సమస్యను మాజీ ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ రావు ఎమ్మెల్యే రాగమయి రాష్ట్ర నాయకులు దయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే రాగమయి డాక్టర్ మట్టా దయానంద్ 240 జెసిబిల సాయంతో లింకు కాలువకు మరమ్మతులు చేపించారు. ఈ లింకు కాలువ ద్వారా దాదాపు 200 ఎకరాలకు నీరందుతుందని రైతులు తెలిపారు. లింకు కాలువ సమస్య పరిష్కారం చేసేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కి, మాజీ ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్ రావు కి రేజర్ల తెలగవరం రైతులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కాలువ లేకపోవడం వల్ల ఎన్నో సంవత్సరాల నుంచి బీడు భూములుగా ఉన్న పొలాలకు సాగునీరు అందించి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన రాష్ట్ర నాయకులు దయానంద్ కి రైతుల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము నరసింహారావు, మోతుకూరి శ్రీనివాసరావు, నున్నా వెంకటయ్య, వారాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం



- బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ స్థూపం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నివాళులు !
- నున్నా నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, సి.వై.పుల్లయ్య

**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. 2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు వారి 25వ, వర్ధంతి సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన రామకృష్ణ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సి.వై.పుల్లయ్య మాట్లాడుతూ, ఆనాడు చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు. 25 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. మోడీ ఆర్డినెన్స్ తెచ్చి స్మార్ట్ మీటర్లు దేశంలో, రాష్ట్రంలో ఏర్పాటుచేసి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చాలని చూస్తున్నారని, దానిని ప్రజలంతా తిప్పికొడుతూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్, జిల్లా నాయకులు జానీమియా, శింగు నర్సింహారావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటి సభ్యులు నందిపాటి మనోహర్, బండారు రమేష్, ఎం.ఎ.జబ్బార్, ఎస్.కె.వి.ఎ.మీరా, దొంగల తిరుపతిరావు, ఎస్.నవీన్‌రెడ్డి, పిన్నింటి రమ్య, కార్పొరేటర్లు యర్రా గోపి, బి.జి.క్లెమెంట్, సిపిఎం 1టౌన్, 2టౌన్, 3 టౌన్ కార్యదర్శులు ఎస్.కె.నాగుల్‌మీరా, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు పోటు కళావతి, మేకల శ్రీనివాస్, సిహెచ్.సీతామహాలక్ష్మి, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, వజినేపల్లి శ్రీనివాస్, సత్తెనపల్లి శ్రీనివాస్, చిన్న, సత్తెనపల్లి రాము, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆవుల అశోక్, రామయ్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా కాంగ్రెస్ నాయకులు రాయల రాము జన్మదిన వేడుకలు..






**తల్లాడ ఆగష్టు 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము జన్మదిన వేడుకలు బుధవారం తల్లాడ మండలంలో ఘనంగా నిర్వహించారు. తల్లాడ పట్టణంలోని కల్లూరు రోడ్డు, వెలుగు కార్యాలయం సమీపంలోని పీర్ల సావిడి వద్ద, శివాలయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఆయనకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయల రాము ఇటువంటి వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. తొలుత తల్లాడ పట్టణంలో టపాసులు పేల్చారు. అనంతరం తల్లాడలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కల హరీష్ రెడ్డి, అయినాల నరసింహారావు, బండి బాలసౌరి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పస్తం రామయ్య, గుజ్జర్లపూడి చింటూ, ధూపాటి నాగరాజు, రావుల గోపి గౌడ్, ఖాన్, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాదా బైనమాలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

హర్షం వ్యక్తం చేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్.



**తల్లాడ ఆగష్టు 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** సాదాబైనామాపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ గారు హార్షం వ్యక్తం చేశారు.రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో సుమారు 9 లక్షలకు పైగా మంది రైతులకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు..సాదా బైనామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నిమ్మించి మోసం చేసింది అన్నారు..గతంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు, కానీ 2020 ఆర్ఓఆర్ చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు. ఫలితంగా 9.26 లక్షల అప్లికేషన్లు పరిష్కారం కాకుండా పోయాయని,దీనిపై కోంతమంది హైకోర్టు ను ఆశ్రయించారని తెలిపారు..సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారించి పేదలకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి చేశారని,భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు ఖమ్మం జిల్లాలో నెలకొన్న వరద స్థితిగతులపై కలెక్టర్ దురిశెట్టితో సమీక్ష



**సి కె న్యూస్ ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం జిల్లాలో నెలకొన్న వరద స్థితిగతులపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో సమీక్షించారు.

విస్తారంగా పడుతున్న వానలతో జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితులపై ఎంపీ రవిచంద్ర గురువారం కలెక్టర్ అనుదీప్ కు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పర్యటనలో ఉన్న ఎంపీ రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావుల ఆదేశానుసారం కలెక్టర్ అనుదీప్ తో ఫోన్లో మాట్లాడి వానలు, వరద స్థితిగతులపై సమీక్ష చేశారు.వానల వల్ల ప్రస్తుతం జిల్లాలో సాధారణ పరిస్థితులే ఉన్నాయని, ఎటువంటి ఇబ్బందులు లేవని,ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యా సంస్థలకు గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని ఎంపీ రవిచంద్రకు కలెక్టర్ వివరించారు.వర్షాలతో ఎటువంటి పరిస్థితులు తలెత్తినా కూడా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఎంపీ రవిచంద్రకు కలెక్టర్ అనుదీప్ తెలిపారు.వానలు,వరదలతో ఎలాంటి ఆస్థి,ప్రాణనష్టం వాటిల్లకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా,ప్రజలకు సాయమందించేందుకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎంపీ వద్దిరాజు కలెక్టర్ దురిశెట్టికి హామీనిచ్చారు.వరద నివారణకు చేపట్టవలసిన ముందు జాగ్రత్తలు,చర్యల గురించి ఎంపీ రవిచంద్ర కలెక్టర్ అనుదీప్ కు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి...

- రాయగూడెనికి చెందిన 60 కుటుంబాలు చేరిక
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం : నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి గురువారం చేరాయి. ఈ చేరికలు మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల నాయకులు నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చేరికల్లో ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై పార్టీలోకి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ,రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 500కే వంట గ్యాస్, ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి అనేకమంది కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీ లో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి మరిన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి సత్యనారాయణ, నాగరాజు, మధు, బోలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి.

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.
- జాతీయ లోక్ అదాలత్ పై కోర్ట్ కానిస్టేబుల్స్ తో సమీక్ష సమావేశం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 28,** సెప్టెంబర్ 13వ తారీకున జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు,లైజన్ ఆఫీసర్ ఘని, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ న్యాయ మూర్తుల సంఘం కో-ఆప్షన్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా భద్రాచలం వాసి మండా వెంకటేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగష్టు 28,**భద్రాచలం కు చెందిన మండా వెంకటేశ్వర రావు తెలంగాణ న్యాయ మూర్తుల సంఘం కో-ఆప్షన్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి జిల్లా జడ్జిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు.
ఈ ఎన్నిక మండా వెంకటేశ్వరరావు న్యాయ రంగం లో ప్రదర్శించిన అపార అనుభవం, నిబద్ధత , సేవలకు లభించిన గుర్తింపుగా భావించాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసిగా, తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘంలో ఆయన ప్రాతినిధ్యం వహించడం జిల్లాకు గర్వకారణం.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయ మూర్తుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఈ సంఘం కృషి చేస్తుంది. ఈ నూతన బాధ్యతల్లో ఆయన తన అనుభవంతో సంఘం లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నారు. తెలంగాణ న్యాయవ్యవస్థలో ఆయన సేవలు మరింత విస్తృతం కావడం శుభపరిణామం. భద్రాచలం వాసి మండా వెంకటేశ్వర రావు తెలంగాణ న్యాయమూర్తుల సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నిక కావడం మన భద్రాచలం కు గర్వకారణమని భద్రాచలం బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం హర్షం వ్యక్తం చేసారు

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగష్టు 28,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో సెప్టెంబర్ 13 వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు.
1.యాక్సిడెంట్ కేసులు
2.సివిల్ కేసులు
3.చీటింగ్ కేసులు
4.చిట్ పన్డ్ కేసులు
5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు
6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు
7.చిన్నచిన్న దొంగతనం కేసులు
8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
9. కుటుంబ తగాదాలు
10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు
12. కొట్టుకున్న కేసులు
13. సైబర్ క్రైమ్ కేసులు
14. చెక్ బౌన్స్ కేసులు
ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.


## జ్యూడిషల్ అదనపు మేజిస్ట్రేట్ గా బాధ్యతలు స్వీకరకరించిన దుర్గా భవాని..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగష్టు 28,**భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు మేజిస్ట్రేట్‌గా దుర్గాభవాని గురువారం కోర్ట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసల శ్రీనివాసా చారి, న్యాయ వాదులు పుష్ప గుచ్చముతో సన్మానించారు. మేజిస్ట్రేట్ దుర్గా భవాని హైదరాబాద్‌లో పాఠశాల విద్యను కేంద్రియ విద్యాలయం, గోల్కొండలో పూర్తి చేశారు. సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్, బేగంపేట లో బి.కాం ఆనర్స్ చేశారు.తల్లిదండ్రులు ఇద్దరూ న్యాయవాదులే కావడంతో చిన్ననాటి నుంచే న్యాయరంగంపై ఆసక్తి పెంచుకున్నారు. కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను వదిలి న్యాయవృత్తిని ఎంచుకొని, మేజిస్ట్రేట్ కావాలన్న సంకల్పంతో ముందుకు సాగారు.తన విద్యా, వృత్తి ప్రయాణంలో గురువులు, ఉపాధ్యాయులు, సహకారం, స్నేహితులు, ముఖ్యంగా కుటుంబ సభ్యుల సహకారం తో ఈ స్థాయికి చేరుకున్నాని మేజిస్ట్రేట్ దుర్గా భవాని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని పెండేకంటి లా కాలేజ్ (మూడు సంవత్సరాల కోర్స్)లో ఎల్.ఎల్.బి. పూర్తి చేశారు. తరువాత హైదరాబాద్‌లోని వివిధ ట్రయల్ కోర్టులు, హైకోర్టులోనూ తన తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో ప్రాక్టీస్ చేస్తూ, సమాంతరంగా జ్యూడీషియల్ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. 2022 సెప్టెంబర్ 16న న్యాయవాదిగా నమోదు అయి, క్రమంగా కృషి చేసి, భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు . ఈ కార్యక్రమం లో న్యాయవాదులు జాయింట్ సెక్రటరీ బి. శారద, పేరాల వెంకటేశ్వర్లు, సౌజన్య కార్తీక్. ఇసంపల్లి శ్రీనివాస్, బండారు రమాదేవి, లక్ష్మన్, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.... అందరి లెక్కలు తెలుస్తాం...






- **బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేద్దాం.**
- **రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని ప్రభుత్వమిది.**
- **బీఆర్ఎస్ నాయకులను వేధిస్తున్న గులాబీ జెండా వదలట్లేదు.**
- **నాయకులే పోయారు... కార్యకర్తలతో పార్టీ బలంగా ఉంది.**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 28,**ఎన్నికల్లో అలవీ కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులను, కార్మికులను, ఉద్యోగులు అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూధన రావు విమర్శించారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పదేళ్ళ కాలంలో మాజీ సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడుకున్నారని, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారని గుర్తు చేశారు. కానీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపు హామీలతో మార్పు కావాలి అంటూ అబద్దపు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే ఒకరెమో సెటిల్మెంట్లు, ఇంకొకరు రియల్ ఎస్టేట్, మరొకరు కమీషన్లతో దండుకుంటూ పాలనను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. పదేళ్ళ కాలంలో ఎన్నడూ యూరియా సమస్య రానీయకుండా పాలన చేస్తే సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డు మీదకు తీసుకువచ్చి యూరియా కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండేలా చేశారని, బీజేపీ, కాంగ్రెస్ కు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే వారు ఏ ఒక్క రోజు రైతుల కష్టాలు, ప్రజల సమస్యలను పట్టించు కోకుండా కేంద్రం చేసే పనులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ధ్వజమెత్తారు. ఏ ఒక్క ఎంపీ కూడా తెలంగాణ ప్రజల కష్టాల గురించి ఒక్కనాడు కూడా నోరు మెదపలేదని, వారి ధ్యాసంతా మాజీ సీఎం కేసీఆర్ పేరును తుడిచి వేయాలనే కుట్రలు, కుతంత్రాలు, ప్రయత్నాలు చేస్తున్నారని కానీ కేసీఆర్ పేరును తుడిచివేయడం వారి జేజేమ్మల తరం కూడా కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఛీ... కొడుతున్న ఇంకా ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని, ఇంకా వారు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ఇబ్బందులు పెట్టాలని, జైలులో వేయాలని జపం చేస్తున్నారే తప్ప పాలన పై పట్టు సాధించలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులే పాలనపై పెదవి విరుస్తున్నారని ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు కష్టాలు పడుతుంటూ ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే కూడా పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి రైతుల కష్టాలు వినలేని దౌర్భాగ్యస్థితిలో పాలకులు ఉన్నారని మండిపడ్డారు.స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలు మనవే.స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వేలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందనే ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని, కోర్టు మొట్టికాయలు వేయడంతో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్నారని వారు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 10, 11న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యక్రమం ఉన్నందున నియోజకవర్గం వారీగా సమావేశాలు ఉంటాయని ప్రతీ ఒక్కరూ తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా చెప్పవచ్చన్నారు. రాష్ట్రమంతటా మెజారిటీ స్థానాలను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మెజారిటీ జెడ్పీటీసీలను గెలిచి జిల్లా పరిషత్ లను గెలవబోతున్నామని వారి సర్వేలో వెల్లడైందని వారు చెప్పారు. ఇటీవల కొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన కానీ గ్రామస్థాయిలో ఒక్క కార్యకర్త కూడా వారి వెంట వెళ్ళకపోవడం బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ పైన ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. పార్టీ మారిన వారు ఏ పార్టీలో ఉన్నారో వారికే తెలియదని, కొంతమంది బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారని వారందరూ మరీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశాల కు ఎందుకు రావడం లేదని, ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నామని ఎమ్మెల్యేలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పార్టీ మారని మన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వేధింపులకు గురిచేసి, అరెస్టులు చేస్తున్నారని, రౌడీ షీట్ తెరుస్తామని బెదిరిస్తున్నారని అయినా కూడా ఏ ఒక్కరూ బెదరకుండా గులాబీ జెండాను వీడకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని వారందరినీ కండ్లలో పెట్టి కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ నాయకులే వీధి రౌడీల్లాగా ప్రవర్తిస్తున్నారని, గత పదేళ్ళలో ఏనాడు కూడా బీ ఆర్ ఎస్ నాయకులు అలా ప్రవర్తించలేదని, వచ్చేది. బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వారందరినీ గుర్తు పెట్టుకుంటామని, వారికి తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి వారి రిజర్వేషన్ ప్రకారం టిక్కెట్లు కేటాయిస్తామని ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదని, కార్యకర్తలను కాదని తాము ఏమి చేయమని అంతిమ నిర్ణయం అధిష్టానందేనని ఎటువంటి పైరవీలకు చోటు లేకుండా తామంతా అభ్యర్థుల కోసం శ్రమిస్తామని భరోసానిచ్చారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావాహులంతా తమ బయోడేటాను పార్టీ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర రావు, బానోతు హరిప్రియానాయక్, మెచ్చా వెంకటేశ్వరరావు, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మానె రామకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, సర్పంచ్లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. మరణించిన నాయకులకు సంతాపం. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మరణించిన అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేటకు చెందిన తూతా నాగమణి, వైరా నియోజకవర్గంకు చెందిన జడల వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి వారు చేసిన కార్యక్రమాలు, ఎదురైన ఇబ్బందులను గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.




## అనాథలకు అండగా...! చిన్నారులకు తోడుగా...!!



- **20 వేల రూ" విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ.**
- **ఐటిడిఏ పిఓ బి రాహుల్ చేతుల మీదుగా కారుణ్య అనాథ ఆశ్రమం కు అందుచేత.**
- **మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం -**
- **ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగష్టు 28,**
మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో గల కారుణ్య అనాథ ఆశ్రమంలోని పిల్లలకు 20,000 వేల రూపాయల విలువగల నిత్యవసర వస్తువులను భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్ చేతులమీదుగా పిల్లలకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్ మాట్లాడుతూ తల్లి తండ్రులు లేని పిల్లలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తూ, విద్యా బుద్ధులు నేర్పుతున్న ఆశ్రమ నిర్వాహకులను సునీల్ ను అభినందించారు. అలాగే ఈ అనాధ పిల్లల కోసం 20,000 వేల రూపాయలు విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినందుకు ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అలాగే ఏజెన్సీలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు .
ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ కొప్పుల మురళి మాట్లాడుతూ కెనడాలో ఉంటున్న నా స్నేహితురాలు
నల్లగట్ల రాధ , నల్లగట్ల వెంట రామయ్య
లా వారి ఆర్థిక సహకారంతో కారుణ్య అనాథ పిల్లల ఆశ్రమంలోని పిల్లలకు 20 వేల రూపాయల విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసామని తెలిపారు. పిల్లల కోసం ఆర్థిక సహాయం అందించిన నల్లగట్ల.రాధ , నల్లగట్ల. వెంట్రామయ్య దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నేడు ప్రస్తుత సమాజంలో ఎవరిది వారు చూసుకుంటున్న పరిస్థితులలో కూడా కెనడాలో ఉంటూ అనాధ పిల్లలకు మా వంతు సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు భవిష్యత్తులో కూడా ఈ అనాధ పిల్లల ఆశ్రమానికి మా వంతు సహాయక సహకారాలు అందిస్తామని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కొప్పుల మురళి , ట్రస్ట్ నిర్వాహకులు నవీన్, వంశీ , సాయి కుమార్, బాబాజీ , సోలా ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్



**ఆగష్ట్ 28 (సికెన్యూస్) చేగుంట:**చేగుంట మండల్ చందాయిపేట గ్రామానికి చెందిన,తలారి నర్సయ్య మరణించిన విషయం తెలుసుకున్న చేగుంట యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో పబ్బ నగేష్ గుప్తా,ముజామిల్,తలారి భిక్షపతి,తలారి శంకర్,చిట్టబోయిన శివరాములు,తలారి శంకర్,చిట్టబోయిన సాయికుమార్,తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట మండలంలో వేలాది ఎకరాల పంట నష్టం

- **పలు గ్రామాల పంట పొలాలను పాత ఇళ్ళను పరిశీలించిన, అధికారులు, సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి**



**ఆగష్టు 28 (సికేన్యూస్) చేగుంట:**మంగళవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ అతిభారీ వర్షాల కారణంగా మండలంలో పలు గ్రామాలలో జల ప్రళయం సంభవించింది. మండలం లో పలు గ్రామాలలో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో, రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.దీంతో మండలం లో దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి,, తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో చిన్నారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భరత్ రెడ్డి, సర్వేయర్, రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాలో వర్షానికి దెబ్బతిన్న ఇండ్ల ను పరిశీలించారు , పలు గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు
వరద ధాటికి మండలంలోని ఇబ్రహీంపూర్ లో రోడ్లు కొట్టుకుపోయి దెబ్బతిన్నాయి, చందయపేట,పొలంపల్లి, పరీవాహక ప్రాంతంలోని వేలాది ఎకరాల వ్యవసాయ భూములు నీట మునిగాయి. వరి, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంట నష్టంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రజలు మరియు రైతులు కోరుతున్నారు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,విజయపాల్ రెడ్డి, మండల్ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,స్టాలిన్ నర్సిములు, కాశబోయిన భాస్కర్,సంద్రు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి, సాయికుమార్ గౌడ్,ఆగమయ్యా, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇటుకలు అందించడానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 28,**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మరియు ఉపాధి హామీ పథకం పనులకు నాణ్యమైన ఇటుకలను తక్కువ ఖర్చుతో అందించడానికి మణుగూరు మండలం దమ్మక్కపేట సమీపంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) వద్ద ఫ్లై యాష్ వినియోగంతో నాణ్యమైన ఇటుకలు తయారీ విధానాన్ని గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లాలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు ఉపాధి హామీ పథకం పనులలో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ తెలిపారు. ఫ్లై యాష్ వినియోగం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని, ఉత్పత్తి తర్వాత మిగిలిన వ్యర్థ పదార్థాన్ని సమర్థవంతంగా వినియోగించి ఇటుకలని తయారుచేసి ఉపయోగించవచ్చని చెప్పారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా విస్తృతంగా ఇటుకలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు ఉపాధి హామీ పథకం పనుల్లో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ముఖ్యమైనది అని, ఇసుక, సిమెంట్, ఫ్లై యాష్ మరియు మట్టి (క్లే) మిశ్రమాలతో ఇటుకలు తయారీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరలో, నాణ్యమైన ఇటుకలను అందించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. వీటిపై విస్తృత ప్రచారం జరగడం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున ఇటుకల తయారికి దోహదం అవుతుందని, తద్వారా లబ్ధిదారులు నేరుగా లాభపడగలరని తెలిపారు.

ఆగస్టు 30 న బీటీపీఎస్‌లో మూడు మిషన్ల ద్వారా వివిధ మిశ్రమాలతో నాణ్యమైన ఇటుకలను తయారుచేసే విధానంపై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడుతుంది అని, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణ పొందవచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్లు, సూపర్డెంట్ ఇంజనీర్లు, పంచాయతీరాజ్ అధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులు, గృహ నిర్మాణ విభాగ ఇంజనీర్లు, తాసిల్దార్, ఎంపీడీవో, ఏపీవో మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అదనపు ఆదాయం ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 28,** జిల్లా లో ప్రజలకు అదనపు ఆదాయం మరియు ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం బూర్గం పహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయు మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్ లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు మరియు వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్ మరియు సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి ఎన్ ప్రసాద్, ఆర్ ఐ నరసింహారావు, ఎస్సారెఎల్పి ఏఈ సందీప్, ఎంపీ ఓ బాలయ్య, ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రెటరీ భవాని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా.
- మధురబస్తిలో గణేష్ మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 28,**కొత్తగూడెం : పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతకు, సోదరబాబాన్ని పెంపొందించేందుకు వేదిక కావాలిని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎ.కె. సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోనిల 30 వ వార్డు, మధురబస్తిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ గురువారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమన్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి నిర్వహించుకోవడం మన ప్రాంతంలోనే కాకుండా యావత్ భారతదేశంలో జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడమేకాకుండా పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం, అందరిని ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమని, ఈ ఆనవాయితీను భవిష్యత్తులోనూ కొనసాగించి ప్రజల్లో ఐక్యతను పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, 30వ వార్డు మాజీ కౌన్సిలర్ నేరెళ్ళ సమైఖ్య, నాయకులు పిడుగు శ్రీనివాస్, పీక కృష్ణ, మంచినీళ్ల విజయ్, సుధాకర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు జెండర్ ఇక్వాలిటి పై అవగాహన




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూర్ (ఎం):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం లోని తిమ్మాపురం గ్రామంలో యూత్ ఎవర్ నెస్ ప్రొగ్రాం డాన్ బోస్కో సేవకేంద్ర మరియు విలీడ్ సంస్థ వారి సౌజన్యం తో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా యువత జెండర్ ఈక్వాలిటీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు యువజన వికాసానికి తీసుకోవాల్సిన చర్యల గురించి బోస్కో సేవ కేంద్ర తెలంగాణ కో ఆర్డినేటర్ అరుకల శిరీష వివరించారు. ఈ సందర్భంగా నీడ్స్ యన్ జీవో వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ యువత చదువుతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. టెక్నాలజీ కి అనుగుణంగా ఉన్నకోర్సులని నేర్చుకున్నట్లయితే జీవితకాలంలో త్వరగా సెటిల్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు వీటితో పాటు గా సామాజిక అంశాలు మొదలగు వాటిపై అవగాహన కలిగి ఉన్నట్లయితే సమాజంలో కూడా ఒక మంచి యువజనులుగా గుర్తింపు పొందవచ్చు నని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చేటువంటి వివిధ పథకాలు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాలను ఉపయోగించుకొని జీవితంలో ఎదగాలని ఆయన తెలిపారు. యువత అభివృద్ధి చెందినప్పుడే యువజన వికాసం సాధ్యపడుతుందని ఇలాంటి కార్యక్రమాల కోసం తమ నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రత్యేకించి యువత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్కో సేవ కేంద్ర గ్రామ వాలింటర్ కౌకుంట్ల మధు సూదన్ రెడ్డి,గ్రామ యువతి యువకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని సీజ్ చేసిన తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ

**తల్లాడ ఆగష్టు 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

ఆంధ్ర నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ (ఏ పి 27 టి జడ్ 1265)ని తెల్లవారుజామున తల్లాడ మండలం మిట్టపల్లి సెంటర్ లో ఎస్ఐ వెంకటకృష్ణ సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు . లారీ యజమాని బండారు చెన్నారావు, లారీ డ్రైవర్ పెనుకొండ ఉపేందర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## భద్రాచలం గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 28,**

గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారుల తో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.అక్కడ ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట



పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.నిమజ్జనోత్సవానికి గణేష్ ప్రతిమలను తీసుకొని వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,భద్రాచలం సీఐ నాగరాజు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కటికి కిరణ్ జన్మదిన వేడుకలు



**తల్లాడ ఆగష్టు 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కటికి కిరణ్ జన్మదిన వేడుకలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్కే జమాల్ ఆధ్వర్యంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్ హాజరయ్యారు. కటికి కిరణ్ కు ప్రత్యేకంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని , రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా సుధాకర్ కోరారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## అన్నారుగూడెంలో ఇళ్లల్లోకి చేరిన వరద నీటిని పరిశీలించిన తహశీల్దార్ సురేష్ కుమార్..

**తల్లాడ ఆగష్టు 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**:తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో రాత్రి నుంచి కురిసిన వర్షానికి ఎస్సీ కాలనీలోని పలు ఇళ్లకు వరద నీరు చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ తహశీల్దార్ సురేష్ బాబు గురువారం గ్రామంలో పలు ఇల్లను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికలతో కొద్దిసేపు మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇల్లులోకి నీరు వచ్చిన స్థానికులను పునరావాస కేంద్రాలకు తరలించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్ అధికారులకు పలు విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఇళ్లల్లోకి నీరు వస్తున్నాయని, ఆయన దృష్టికి తేవడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని అధికారులు తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్, సెక్రెటరీ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

## భారీవర్షాలతో గండ్లు పడ్డ చెరువులను పరిశీలించిన, చేగుంట ఎమ్మార్వో శ్రీకాంత్



**ఆగస్టు 28 (సీ కే న్యూస్) చేగుంట:**గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ అతి భారీ వర్షాల కారణంగా చేగుంట మండలంలోని చిట్టోజిపల్లి గ్రామంలోని మొగులు కుంట,గండి పడిన చెరువును, మరియు రుక్మాపూర్, ఇబ్రహీంపూర్, ఆర్ అండ్ బి రోడ్డు ను మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దానిని పరిశీలించారు, ఎమ్మార్వో మాట్లాడుతూ, వర్షాలు తగ్గుముఖం పట్టగానే, గండిపడిన చెరువులను, మరియు రోడ్డు మరమ్మతులను, పునరుద్ధిస్తామని వారు చెప్పారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో చెన్నారెడ్డి, ఆర్ఐ భరత్ రెడ్డి, సర్వేర్ రవీందర్ రెడ్డి, ఏఈ మమత, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, మరియు డి ఈ పి ఆర్, చిటోజిపల్లి గ్రామ ప్రజలు ఇబ్రహీంపూర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## నవరాత్రి ఉత్సవాలతో సామాజిక సమానత్వం వెల్లివిరియాలి.

- ప్రపంచానికి భారతీయ సంస్కృతులు ఆదర్శం.
- సమాజ పురోగమనానికి మన సంప్రదాయాలు దోహదపడాలి.
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.
- చవితి ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 28,**కొత్తగూడెం : వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణేష్ టెంపుల్, శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను తిలకించారు. అనంతరం పట్టణ, పరిసర ప్రాంతాలు, గ్రామాల్లో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలి
- ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు
- ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలి
- విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు- 28:**అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తదితర అంశాలపై అదనపు కలెక్టర్, మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు మొదటి జత రాని కొత్త విద్యార్థుల జాబితా, రెండవ జత రాని విద్యార్థుల వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు రెండు జతలు పంపిణీ చేసినప్పటికి ఆన్ లైన్ నమోదులో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని, వీటిని గుర్తించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఈ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న పాఠ్య పుస్తకాల స్టాక్ అంతర్గతంగా అడ్జస్ట్ మెంట్ చేసుకోవాలని, కొత్తగా చేరిన విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రాబోయే సమీక్ష నాటికి ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్, సి.ఆర్.పి.లు, మండల విద్యా శాఖ అధికారి సమన్వయం చేసుకుంటూ సాంకేతిక అంశాలు పరిష్కరించి పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు జవాబుదారీతనంతో పని చేయాలని, విద్యార్థుల వారీగా వివరాలు జిల్లా లాగిన్ లో నమోదు అయ్యేలా సీఎంఓ పర్యవేక్షించాలని అన్నారు. మండల విద్యా శాఖ అధికారులు పూర్తి బాధ్యత తీసుకొని వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు.

జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల పెండింగ్ ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో పదోన్నతులు లభించిన ఉపాధ్యాయులు, సిబ్బంది రిలీవ్, నూతన వర్క్ ప్లేస్ జాయినింగ్ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో అవసరానికి మించి టీచర్లు ఉన్న పాఠశాల జాబితా, టీచర్ల జాబితా తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పదోన్నతులు కారణంగా ఏర్పడిన ఖాళీలలో, అవసరమున్న పాఠశాలల్లో ఈ టీచర్లను అడ్జస్ట్ చేస్తూ సెప్టెంబర్ లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, మండల విద్యా శాఖ అధికారులు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, ఏపిఎంలు, సిఆర్పిలు, ఏఎస్ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాస్టర్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు-28:**గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాస్టర్ లకు గురువారం నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి, సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. రాబోయే 5 సంవత్సరాల పాటు ఈ కార్యక్రమం క్రింద 79 వేల 156 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుండగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం (70శాతం), రాష్ట్ర ప్రభుత్వం (30 శాతం) భరిస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలో 9 మండలాల పరిధిలో 35 గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల లోని గిరిజన జనాభాకు అందుబాటులో ఉన్న వనరులు పరిశీలించి ఇంకా ఏమేమి వసతులు కావాలో ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో గిరిజన ప్రజలతో ఇంటారాక్ట్ అవుతూ, వారికి అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పన గురించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో గిరిజన జనాభాకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద పక్క ఇండ్లు, జల్ జీవన్ మిషన్ క్రింద త్రాగు నీరు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాలలో రోడ్లు ఉండేలా చూడాలని అన్నారు. పీ.ఎం. సూర్య ఘర్ పథకం క్రింద గ్రామాలలో ఆసక్తి గల గిరిజనుల ఇంటిపై సోలార్ విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఉండేలా చూడాలని, సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ కార్డు అందించాలని, అవసరమైన చోట అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

రొటీన్ కార్యక్రమంలా కాకుండా, గిరిజనులకు కావాల్సిన సదుపాయాలు, వసతులు వారే నిర్ణయించుకొనే విధంగా వారికి సులభతరం చేయాలన్నారు. తరతరాల నుండి వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వాల నుండే సహాయం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో గిరిజనుల సమస్యలు తెలుసుకొని, నిజాయితీగా, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, అంకితభావంతో ప్రతి గిరిజనుడికి విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అధికారులతో, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ స్పైసీ రెస్టారెంట్ ను సందర్శించిన ఎంపీ వద్దిరాజు



**సి కె న్యూస్ ప్రతినిధి:**కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో ఇటీవల ప్రారంభించిన రాయల్ స్పైసీ హోటల్ ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్ తదితర ప్రముఖులు గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్,కాపు సీతామహాలక్ష్మి తదితర ప్రముఖులతో పాటు భోజనం చేసి హోటల్ యజమానులు నవతన్, శివమూర్తిలకు శుభాభినందనలు తెలిపి ఆశీర్వదించారు.ఇదేవిధంగా శుచి, శుభ్రత,నాణ్యతను కొనసాగిస్తూ హోటల్ అందరి ప్రశంసలు అందుకోవాలని, యాజమాన్యం ఆర్థికంగా బలపడాలని ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులు ఆకాంక్షించారు, దీవించారు.

## ముంపుకు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపీ ఎమ్మెల్సీ లు



**సి కె న్యూస్ ప్రతినిధి:**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులు ఖమ్మం జిల్లా కారేపల్లి క్రాస్ రోడ్డులో తరచూ ముంపునకు గురవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు.వర్షాకాలంలో తరచూ విశ్వనాథపల్లికి వెళ్లే రోడ్డు,ఎర్రమ్మ గుడి సమీపాన ఉన్న తమ ఇండ్లు ముంపునకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ మధులకు స్థానిక నాయకులు వివరించారు.సమస్య తీవ్రత గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని రవిచంద్ర,మధులు వారికి హామీనిచ్చారు.

# కష్టపడే తత్వం అలవర్చుకోవాలి..



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని ఏకాగ్రత తో లక్ష్య సాధనకు కృషి చేయాలి
- సోషల్ మీడియా కు పరిమితంగా చూడాలి
- మిషన్ వాత్సల్య పీఎం కేర్స్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు పోస్టాఫీస్ డిపాజిట్ పుస్తకాలు అందించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -28**

ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా పీఎం కేర్స్ పథకం క్రింద పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పిల్లలకు మార్గదర్శనం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ క్రింద 10 లక్షల రూపాయల పోస్టల్ డిపాజిట్, వారి చదువు, కెరీర్ పరంగా స్థిర పడే విధంగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో కోవిడ్ బారిన పడి తల్లిదండ్రులను కోల్పోయిన 13 మంది పిల్లలను గుర్తించినట్లు, వారి పేర 10 లక్షల పోస్టల్ డిపాజిట్ చేసినట్లు, ఇట్టి మొత్తం వారికి 23 సంవత్సరాల వయస్సు నిండగానే డ్రా చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు అన్నారు. ఇట్టి డబ్బును వృధా చేయక ఉపాధికల్పనకు, అభివృద్ధి కి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న కుటుంబ నేపథ్యం, వివిధ స్థాయిలో ఉన్న, ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం ఉంటుందని అన్నారు. కష్టం ఎప్పుడు వృధా కాదని, సులభంగా వచ్చింది ఏదైనా ఎక్కువ రోజులు నిలవదని అన్నారు. కాలం ఎంతో విలువైనదని, పోయిన కాలం ఎన్నటికీ తిరిగి రాదని అన్నారు. జీవితంలో ఇది సాధించాలన్న కష్టపడాలని అనుకున్న లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు.

జీవితంలో అప్ అండ్ డౌన్స్ సహజమని, ఒకే రోజు అన్ని మన దగ్గరకు రావని అన్నారు. తాను 3 సార్లు సివిల్స్ పరీక్షలు రాసిన ఫలితం రాలేదని, నిరుత్సాహం చెందక, ఎక్కడ పొరపాట్లు చేసాను అని దీక్షతో పొరపాట్లు సరిదిద్దుకొని ఐఏఎస్ అయ్యానని కలెక్టర్ అన్నారు. అకుంఠిత దీక్షతో కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించానని అన్నారు. పరాజయం నుండి, నిరంతర ప్రయత్నం తో విజయం వైపు సాగాలన్నారు. సోషల్ మీడియా నియంత్రణ తో ఉపయోగించాలని, సోషల్ మీడియా తో సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. సోషల్ మీడియా బదులు ఆటలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఇంటర్ నెట్ ను మంచి విషయాలు నేర్చుకోవడానికి వాడాలన్నారు. చదువును మించింది లేదని, కష్టపడి చదివితే ఉన్నత స్థానం చేరుకోవచ్చని కలెక్టర్ అన్నారు. కాలం చాలా విలువైనదని, పోతే తిరిగి రాదని, ఇప్పుడు కాలాన్ని వృధా చేసి, తర్వాత బాధపడితే ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కాలం రీత్యా పిల్లలు ఎంతో ధనవంతులని, సోమరితనం వీడి, క్రమశిక్షణ తో కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డబ్బు నిర్వహణ, ఎక్కడ ఎలా పెట్టుబడి పెట్టాలనే అవగాహన కల్గివుండాలని, డబ్బు ను పొదుపుగా ఖర్చుపెడుతూ అభివృద్ధి చెందాలన్నారు. మంచిగా స్థిరపడి, ఉన్నత స్థానానికి చేరుకోవడమే, తల్లిదండ్రులకు మనం ఇచ్చే బహుమతి అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు భద్రపర్చుకొనే ఫోల్డర్, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనకు సంబంధించి పుస్తకం, పోస్టల్ డిపాజిట్ పుస్తకం లు పిల్లలకు, కలెక్టర్ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి విష్ణు వందన, సంక్షేమ శాఖ అధికారులు, పిల్లలు, పిల్లల సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్

**సి కె న్యూస్ ప్రతినిధి:**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రముఖులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.ఈ దృష్ట్యా ఎంపీ రవిచంద్రను గురువారం సాయంత్రం ఖమ్మం బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు ఈ.రంగనాథ్, కార్యదర్శి కూరపాటి మంజుల, ఉపాధ్యక్షులు మోత్కూరి గోపాలరావు,కోశాధికారి వజినేపల్లి రవి,దమ్మాలపాటి నగేష్, సత్యప్రసాద్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఎంపీ వద్దిరాజు వినతిపత్రాన్ని పరిశీలించి వెంటనే స్పందిస్తూ వరంగల్ ప్రాంత ముఖ్య ప్రాంతీయ మేనేజర్ టీ.ఏన్.నఫ్సద్ కు ఫోన్ చేసి డీలర్స్ ఎదుర్కొంటున్న సమస్యల్ని సానుకూలంగా పరిష్కరించాల్సిందిగా కోరారు.తమ విజ్ఞప్తి పట్ల వెంటనే స్పందించిన ఎంపీ రవిచంద్రకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి..... అనుదీప్ దురిశెట్టి

- వరద, వర్షం ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -28:**భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, కార్పొరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

